# సిపిఐ ఎమ్మెల్సీ సత్యంను కలిసిన శాంతి కుమార్

**ప్రజాపక్షం/భువనగిరి** : నల్లగొండ జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే కోటాలో ఎంఎల్సిగా ఎన్నికైన సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంను ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ కలిశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాలతోనే పార్టీ బలపడుతుందని మేము కూడా విద్యార్థి ఉద్యమాల నుంచే ఈ స్థాయి వరకు వచ్చామని విద్యార్థి నాయకులు విద్యారంగ సమస్యలపై రాజీ లేకుండా పోరాటం చేయాలని ఆయన అన్నారు. అనంతరం శాంతి కుమార్ ఎమ్మెల్సీని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పీ.అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.




ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 25 మే , 2025 | పేజీలు : 06


# 5వేల ఎకరాలకు సాగునీరు

## యుద్ధ ప్రతిపాదికన రాజీవ్‌శాంతినగర్ ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**ప్రజాపక్షం/అనంతగిరి:** రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం అనంతగిరి మండలం శాంతినగర్‌లోని పాలేరు వాగుపై 52 కోట్ల రూపాయలతో నిర్మించే రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకంను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి శాంతినగర్ లిఫ్టుని ప్రారంభించడం జరిగిందని, 2016 తర్వాత లిఫ్ట్ పని చేయడంలేదని గత ఆగస్టు 30న వచ్చిన వరదతో పంపు హౌస్ దెబ్బ తినదని తెలిపారు. ఎంత పెద్ద వరద ఉధృతినైనా తట్టుకునేలా శాశ్వతంగా ఉండేలా గత పంపు హౌస్ కంటే 3 మీటర్ల ఎత్తులో రాజీవ్ శాంతినగర్ లిఫ్ట నిర్మించడం జరుగుతుందని, దీని ద్వారా అనంతగిరి మండలంలోని 7 గ్రామాలలో 3129 ఎకరాలు, కోదాడ మండలంలోని 3 గ్రామాల పరిధిలో 1781 ఎకరాలు మొత్తం 5వేల ఎకరాలలో తీవ్ర కరువు వచ్చినా పాలేరు నుండి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకుని రావడం జరుగుతుందని తెలిపారు. పాలేరు రిజర్వాయర్‌కి సీతరామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు, అలాగే మున్నేరు నీరుని పాలేరుకు తరలించి సాగు నీరు వదలటం జరుగుతుందని తెలిపారు. శాంతినగర్‌లో పాలేరు వాగుపై ఇప్పుడు ఉన్న చెక్ డ్యామ్ వల్ల ఉపయోగం లేదని మరోక చెక్ డ్యామ్ నిర్మిస్తామని అన్నారు. రైతులకు పైపులు భూమి కిందనుండి పోయిన నష్టపరిహారం చెల్లిస్తామని, ఎత్తిపోతల పథకానికి,చెక్ డ్యామ్‌కి రాజకీయాలకు తావులేకుండా రైతులు సహకరించాలని, మనం అందరం కలిసి అద్భుతమైన ఎత్తిపోతల పథకంను నిర్మించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సిఈ రమేష్ బాబు, ఆర్డీవో సూర్యానారాయణ, తహసిల్దార్ హీమ బిందు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి యజ్ఞంలా తలపెట్టినం

## జూన్ చివరి నాటికి హౌసింగ్ కాలనీ ఇండ్లు పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి ఓ యజ్ఞంలా తలపెట్టి రాజకీయాలకి తావులేకుండా అందరి సహకారంతో ముందుకు వెళ్తున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2160 ఇండ్లను, 30 కోట్ల రూపాయలతో నిర్మించే ఐటిఐ కళాశాల, రూ.8 కోట్లతో నిర్మించే అర్‌అండ్‌బి గెస్ట్‌హౌజ్ , ఔటర్ రింగ్ రోడ్డు, రూ. 4.5 కోట్లతో నిర్మించే డిగ్రీ కళాశాల, రూ.8.5 కోట్లతో నిర్మించే జూనియర్ కళాశాల నిర్మాణ పనులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. రామస్వామి గుట్ట వద్ద ఇండ్లు అన్ని జూన్ చివరి నాటికి పూర్తి చేసి జూలై ఆగస్టులో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇండ్లు పంపిణీ చేయాలని, పనులన్ని వేగవంతంగా నాణ్యతగా ఉండాలని అదేశించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిరుద్యోగులకు ఉపాధి కల్పనకి గొప్ప అవకాశం అని ఎటిసి ద్వారా అడ్వాన్స్ స్కిల్స్, రోబో టెక్నాలజీ, ఎలక్ట్రికల్ వెహికల్ రిఫేర్, ప్రాసెసింగ్ టెక్నాలజీ లాంటి వాటిపై 170 మందికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం జరుగుతుందని, జూన్ నాటికి నిర్మాణం పూర్తి చేసి జూలై నుంచి తరగతులు ప్రారంభించాలని అదేశించారు. అర్‌అండ్‌బి, యంఎఫ్‌టి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్లన్ని వేగవంతంగా నాణ్యతగా నిర్మించాలని, రోడ్డు వేసేటప్పుడు ఎలక్ట్రిక్ పోల్స్ అడ్డు ఉంటే వాటిని తొలగించాలని అధికారులకు అదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యానారాయణ, అర్ అండ్‌బి ఎస్ఈ సీతరామయ్య, పిఆర్ఈఈ వెంకటయ్య, తహసిల్దార్ నాగార్జునరెడ్డి, హౌజింగ్ ఎస్ఈ వెంకటదాస్‌రెడ్డి, డిఇ జగన్, ఎఇ సాయిరాంరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## హాల్‌టికెట్‌పై ఫోటో తప్పనిసరి

### యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**ప్రజాపక్షం/యాదాద్రి :** గ్రామ పాలన అధికారి పరీక్షలు వ్రాసే అభ్యర్థులు హాల్ టికెట్ పై కలర్ పాస్ ఫోటోను తప్పనిసరిగా అతికించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో మే, 25వ తేదీన భువనగిరి పట్టణంలోని వెన్నెల కాలేజీలో నిర్వహించే గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి పరీక్షలు వ్రాసే అభ్యర్థులు హాల్ టికెట్ పై కలర్ పాస్ ఫోటోను అతికించాలని, ఫోటో పై తాను పని చేస్తున్న డిపార్ట్మెంట్ కంట్రోల్ అధికారి ధ్రువీకరణ సంతకం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అదే రకమైన మరొక కలర్ పాస్ ఫోటోను వెంట తెచ్చుకోవాలని, అదే విధంగా ఆధార్ కార్డ్‌ను తెచ్చుకోవాలని అభ్యర్థులకు సూచించారు. పరీక్ష వ్రాసే అభ్యర్థులు బ్లూ బాల్ పెన్ లేక బ్లాక్ బాల్ పెన్ గాని వెంట తెచ్చుకోవాలన్నారు. ఆదివారం ఉదయం 10.30 నుంచి 1.30 వరకు నిర్వహించబడుతుందన్నందున అభ్యర్థులు ఉదయం 9 గంటలకే పరీక్ష కేంద్రం చేరుకోవాలని, 10 గంటలకు గేటు మూసి వేయడం జరుగుతుందని, 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించడం జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలో మౌలిక వసతులను కల్పించాలన్నారు. అభ్యర్థులు తమ వెంట సెల్ ఫోన్, క్యాలిక్యులేటర్, గడియారం, వంటి తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకూడదని తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డిఓ కృష్ణారెడ్డి, వెన్నెల కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ వరప్రసాద్, డిటిఓ సంపూర్ణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల సారథి సిపిఐ

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** ప్రజా ఉద్యమాల సారథి సిపిఐ పార్టీయే అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోమ్లానాయక్ అధ్యక్షతన జరిగిన సిపిఐ గ్రామశాఖ సభలో పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయడంతో పాటు, ఇచ్చిన హామీలను కూడా త్వరగా నేరవేర్చాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ 90 శాతం అయ్యిందని, మిగిలిన 10 శాతం కూడా మాఫీ చేయాలని కోరారు. ఈ నెల 29న చెన్నమనేనిపల్లిలో జరిగే కొండమల్లేపల్లి నాలుగవ మండల మహాసభకు సిపిఐ కార్యకర్తలందరూ తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి, మండల కౌన్సిల్ సభ్యుడు కల్లు చరణ్‌రెడ్డి, సహాయ కార్యదర్శి సల్లోజు మల్లయ్యచారి, పర్శ్యనాయక్, వలమల ఆంజనేయులు, కిషోర్, కూరాకుల వెంకటయ్య, శ్రీరాములు, వీరస్వామి, ఇద్దయ్య, వెంకటయ్య, మార్కు, సుంకయ్య పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడలో ప్లాస్టిక్ కవర్ల నిషేధానికి అధికారులు కృషి చేయాలని తెలంగాణ యువ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తిరుమలగిరి అంజి అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయన వినతిపత్రం అందచేసి మాట్లాడారు. మిర్యాలగూడలో వ్యాపారం చేస్తున్న వ్యాపారస్థులకు, వినియోగదారులకు ఇచ్చే ప్లాస్టిక్ కవర్లు నిషేదించాలని అన్నారు. ప్లాస్టిక్‌తో మానవ మనుగడకు ముప్పు అని, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాదులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్లాస్టిక్ వల్ల రోజురోజుకు కాలుష్యం పెరిగిపోతుందని, ప్లాస్టిక్ కవర్ల నిషేదానికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## భారత్ విభూషన్ పురస్కారం అందుకోనున్న హన్యానాయక్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జూన్ 1న అంతర్జాతీయ పరిశోధన సంస్థ వారు తమిళనాడులోని పెరంబరూర్‌లో ధనలక్ష్మి శ్రీనివాస్ హోటల్‌లో జరిగే భారత్ విభూషన్ పురస్కారానికి నిర్వాహకులు తనను ఎంపిక చేశారని ఫెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకుడు, సామాజికవేత్త ధీరావత్ హన్యానాయక్ శనివారం తెలిపారు. సమాజ సేవకు గుర్తింపుగా తనకు ఈ అవార్డు లభించిందని అన్నారు.

## వీరంరెడ్డి వీరారెడ్డి మృతి బాధాకరం

**ప్రజాపక్షం/మునగాల:** వీరంరెడ్డి వీరారెడ్డి మృతి బాధకరమని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కృష్ణానగర్ గ్రామానికి చెందిన వీరంరెడ్డి వీరారెడ్డి దిశ దినకర్మలో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. వీరారెడ్డి గ్రామంలో అందరిని కలుపుకుని పోయి గ్రామ సమస్యల కోసం పోరాడతారని అన్నారు. ఆయన మృతి గ్రామానికి తీరనిలోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సుంకర అజయ్‌కుమార్, తొగరు రమేష్, కందిబండ సత్యనారాయణ, ఎలిపి రామయ్య, ఉడుం కృష్ణ, రాజమోహన్‌రెడ్డి, వీరంరెడ్డి శివారెడ్డి, పాషా, వెంకన్న, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



# ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం




**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నగదు పోత్సహాం, మెమెంటోలను అందజేసి అభినందనలు తెలిపే కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి సైదా నాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించేలా లయన్స్ క్లబ్ చేపడుతున్న కార్యక్రమాలను ఆయన అభినందించారు. వారు భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలల్లో పదవతరగతిలో ప్రథమ స్థానం సాధించిన వారికి నగదు ప్రోత్సాహక బహుమతితో పాటు, మెమెంటో ప్రశంసా పత్రాన్ని అందజేశారు. క్లబ్ అధ్యక్షులు జనగాం రవిందర్‌గౌడ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాటి మాధవరెడ్డి, కమ్మంపాటి సతీష్, మునుగోటి స్వామి, రేగులగడ్డ నర్సింహ్మా, కరుణాకర్‌గౌడ్. పొన్నం లక్ష్మయ్య, వరకాంతం భాస్కర్‌రెడ్డి, గంగాపురం భాస్కర్, రంగా వెంకటేశ్వర్లు, మేడిశెట్టి శ్రవణ్ పాల్గొన్నారు.

# క్రీడా శిక్షణ శిబిరం సందర్శన



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో నిర్వహిస్తున్న హాకీ వేసవి శిక్షణా శిబిరాన్ని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి కుంభం నర్సిరెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 14 గ్రామాలలో శిక్షణా శిబిరాలు విజయవంతం నిర్వహించబడుతున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులకు మరింత మెలుకువలు నేర్పించి, వారిని భవిష్యత్తులో ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. క్రీడాకారులు మానసిక, శారీరక వికాసంతో పాటు, స్నేహ భావం క్రీడల వల్ల ఏర్పడుతుందన్నారు. శిక్షణా శిబిరాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని నర్సిరెడ్డి సూచించారు. క్రీడాకారులకు ఈ సందర్భంగా పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాకీ శిక్షకులు గంగాపురం రాము, ఎలుగు చంద్రశేఖర్, ధర్మేందర్ పాల్గొన్నారు.

# నర్సింహపురం కోదండ రామస్వామి దేవాలయ కమిటీ ప్రమాణస్వీకారం



**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని నర్సింహపురం గ్రామంలోని శ్రీ స్వయంభు కోదండ రామస్వామి దేవాలయంలో నూతనకమిటి ప్రమాణ స్వీకారంను శనివారం దేవాలయ ఇవో చలపతి, దేవాలయ ధర్మాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ ఏడుకొండల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ నూతన కమిటి దేవాలయ అభివృద్ధికి మరింత నిర్విరామంగా కృషి చేయాలని, ఆలయ అభివృద్ధికి దాతల సహాకారంతో నూతన కమిటి కష్టపడి పనిచేయాలన్నారు. నూతన కమిటి చైర్మన్‌గా గుండు మధుసూదన్‌రావు, డైరెక్టర్‌లుగా కుక్కడపు రామకోటి, బాణాల శ్రీనివాసచారి, బొమ్మ నాగేశ్వరరావు, సంద్ర లింగయ్య రోజా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై శేషాచార్యులు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు గుండు వెంకయ్య, గుండు లక్ష్మి నారాయణ, బొమ్మ పెద్ద వెంకన్న, కారింగుల శ్రీను, కనమర్లపూడి శ్రీహరి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులపై హత్యకాండను ఆపాలి



**ప్రజాపక్షం/కోదాడ:** అడవులను కార్పోరేట్ శక్తులకు అప్పగించే లక్ష్యంతో మోడి సర్కార్ తలపెట్టిన ఆపరేషన్ కగార్ హత్యకాండకు నిరసనగా కోదాడ పట్టణంలో బస్టాండ్ ఎదురుగా వామపక్ష, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అడవి సంపదను కార్పోరేట్ శక్తులకు అప్పగించడం కోసం అపరేషన్ కగార్ పేరుతో మోడి ప్రభుత్వం మావోయిస్టులను, ఆదివాసీలను బూటకపు ఎన్‌కౌంటర్లు చేయడం సరైంది కాదని అన్నారు. మావోయిస్టు పార్టీని లేకుండా చేయాలనే లక్ష్యంతో మావోయిస్టులను పట్టుకుని కాల్చి చంపి ఎన్‌కౌంటర్ అని మసి పూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రితం జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటి ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు 28 మంది దళ సభ్యులను పోలీస్ బలగాలు చుట్టుముట్టి కాల్చి చంపడం అనవాయితీగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కంతుల కోటేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డా వెంకటయ్య, ప్రజా చైతన్యవేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని, పందిరి నాగిరెడ్డి, ముత్తవరపు రామారావు, జివిఎల్‌ఎన్‌రెడ్డి, పోటు లక్ష్మయ్య, మిట్టగణుపుల ముత్యాలు, ఉదయగిరి, వక్కంతుల నర్సింహరావు, డి.రవి, రమేష్, నాగేశ్వరరావు, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



## ఆసుపత్రి సూపరింటెండెంట్ సమరద్‌కు సన్మానం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో వైద్యులు రమణారెడ్డి, చైతన్యలు తుంటి మార్పిడి సర్జరీలు, మోకాలు చిప్పల మార్పిడిలు, 40 ఆపరేషన్లను విజయవంతంగా చేసిన సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ గౌరారపు సమరద్‌ను బీసీ జేఏసీ నాయకులు శనివారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు దాసరాజు జయరాజు, చేగొండి మురళీయాదవ్, సురేష్, బాబు సుదర్శన్‌లు మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా మన మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి ఆపరేషన్లు జరుగుతున్నందున పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం సకాలంలో అందుతుందని, రోగుల సంఖ్య కూడా పెరిగిందని ఆసుపత్రి సూపరింటెండెంట్ సమరద్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు ఉన్నారు.

## ప్రజా సమస్యలపై ఉద్యమాలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేష్, మల్లు గౌతంరెడ్డి, నూకల జగదీశ్చంద్ర, సత్యనారాయణరావు, తిరుపతి రామ్మూర్తి, దేశిరాంనాయక్, కోడిరెక్క మల్లయ్య, అరుణ, పాపిరెడ్డి, గోవర్ధనా, కరీమున్నీసా, రామచంద్ర, పల్లా భిక్షం, ఏసు, కరీం, వజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికై విధినిర్వహణలో చిత్తశుద్ధితో పనిచేయాలని నాణ్యమైన విద్యతోపాటు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా విద్యార్థులు మూర్తిమత్వంతో ఎదిగేటట్లు అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడేటట్లు ఉపాధ్యాయులు పనిచేయాలని మండల విద్యాధికారి ప్రభాకర్ కోరారు. ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన నిర్వహించారు. ప్రాథమిక విద్య పూర్తి అయ్యేసరికి ప్రతి విద్యార్థికి అభ్యసన సామర్థ్యాలు సాధించేందుకే ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో 64 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్స్‌గా నాగేందర్ రెడ్డి శ్యాం కుమార్ బాలబాబు శ్రీధర్ రవి నరసయ్య సునీత అనంతలక్ష్మి వ్యవహరించారు.

## మోతె నూతన తహసీల్దార్‌గా వెంకన్న



**ప్రజాపక్షం/మోతె:** మండలానికి నూతన తహసిల్దార్‌గా ఎం.వెంకన్న శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు, భూసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేశారు.



## దరఖాస్తుల పరిశీలన

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : మండలంలో 5 నుండి 15వ తేదీ వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగింది. భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించిన విషయమై రాష్ట్ర ఐ&పిఆర్ శాఖ వారు మండలం లింగరాజ్‌పల్లి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులులలో దరఖాస్తులు ఇచ్చిన రైతులతో మాట్లాడి వారి సమస్యల గురించి తెలుసు కొని వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్య క్రమంలో తహసీల్దార్ వి.లావణ్య, నాయబ్ తహసీల్దార్ సఫిద్దీన్, ఆర్ఐలు మల్లికార్జున్ రావు, వెంకటేశ్వర్లు, సర్వేయర్ స్వప్న, జూనియర్ సహాయకులు రవి, సంజీవ, నవనీత, రికార్డు సహాయకులు స్వప్న, అనిత, సాయిలు, పరుశరాములు, ఆపరేటర్ వనం రమేష్, నరేష్, అటెండర్లు బాలనర్సయ్య, షాబోద్దీన్, మధుసూదన్ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/మోటకొండూరు : మోటకొండూరు మండలంలోని చందేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లేపల్లి ఐలయ్య కుమార్తె బొల్లేపల్లి వసంత ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి వసంత చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నెమ్మాని సుబ్రహ్మణ్యం, సూదగాని ఆంజనేయులు, గంగరాజు సాగర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను చేసుకోవాలి

ప్రజాపక్షం/గుండాల; భూమి ఉన్న ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పిఎం కిసాన్, ఫజల్ భీమా ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలు రైతులకు అందాలన్నా ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను చేసుకోవాలని ఏఈవో శ్వేత తెలిపారు. శనివారం అనంతారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. భూమి ఉన్న ప్రతి రైతు ఈ ఫార్మర్ రిజిస్ట్రేషను చేసుకోవడానికి ఆధార్ కార్డు నెంబర్‌తో పాటు ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్ నెంబర్ తీసుకొని గ్రామంలోని వ్యవసాయ విస్తరణ అధికారి వద్దకు వెళ్ళి ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్‌ను చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దయాకర్‌రెడ్డి, రైతు ఉత్పత్తి సంఘం డైరెక్టర్ నాగరాజు, రైతులు పాల్గొన్నారు.



# సాగర్‌లో రోటరీ క్లబ్ ఏర్పాటు




ప్రజాపక్షం/నందికొండ:ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ లో రోటరీ క్లబ్ ఏర్పాటు చేయనున్నట్లు ఇంటర్నేషనల్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గాలి సుబ్బారావు తెలిపారు. తెలంగాణ ప్రాంత రీజియన్ కింద గుంటూరు, వినుకొండ ప్రాంతాలు ఉండగా తిరిగి నాగార్జునసాగర్ లో పూర్వ వైభవం తీసుకురావాలనే ఉద్దేశంతో ఇక్కడ ఒక క్లబ్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన అన్నారు. శుక్రవారం బుద్ధ వనంలో కమిటీ తీర్మానాన్ని ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ అనేది సామాజిక సేవా సంస్థ అని ఇది ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి ఉందని ఈ సంస్థ ముఖ్య ఉద్దేశం వ్యాపార, సాంకేతిక నిపుణులను సంఘసేవలో భాగం చేయడం ద్వారా ప్రపంచంలో శాంతి సామరస్యాలను పెంపొందించడమేనని అందుకు ఈ క్లబ్బులు వివిధ సేవా కార్యక్రమాలు, నిధుల సేకరణ సమాజ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తాయని అన్నారు. ప్రస్తుతం లైయన్స్ క్లబ్ లో ఉన్న సభ్యులు రోటరీ క్లబ్ లోకి రావడానికి ఆసక్తి చూపిస్తున్నట్లు ఆయన అన్నారు.

# నేడు తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం




ప్రజాపక్షం/వలిగొండ : నేడు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న పిలుపునిచ్చారు. శనివారం ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం రూ.25 వేల పెన్షన్, 1000 కోట్లతో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారులను గుర్తించేదుకు కమిటీ వేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి, ఉద్యమ కళాకారుల జిల్లా కన్వీనర్ మల్లం వెంకటేశం గౌడ్, ఉద్యమకారుల జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి, ఉద్యమకారుల ఫోరం సీనియర్ నాయకులు కొండూరు శ్రీరాములు, కొండూరు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ తరగతులను సందర్శన



ప్రజాపక్షం/వలిగొండ : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ జిల్లా యాదాద్రి భువనగిరి ఆదేశాను సారం శనివారం వలిగొండ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన వేసవి శిక్షణ తరగతులకు స్థానిక జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ప్రతినిధి కురిమేటి యాదయ్య సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భాస్కర్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పిల్లలకు ఆటపాటలతో కూడిన డ్రాయింగ్ (చిత్రలేఖనం) చేస్తూ, క్యారం బోర్డు, రింగ్ బాల్, వాలీబాల్ తదితర (ఇండోర్ గేమ్స్) ఆటలను ఆడుకోవడానికి మెటీరియల్తో వేసవిలో పిల్లలు ఎండలో తిరగకుండా ఈతకు వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని అన్నారు. ప్రతీ విద్యార్థి ఉదయము 8.00 గంటల నుండి 11.00 గం వరకు విధిగా హాజరు అయి సమయాన్ని సద్వినియోగం చేసుకొని, మానసిక ఉల్లాసం మేధా సంపత్తి పెంచుకోవాలన్నారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఈ శిక్షణ కార్యక్రమం ఇంకా 31 మే 2025 వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేసవి శిక్షణ తరగతులకు తమ ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలందరూ తప్పకుండా హాజరయ్యేలా ప్రోత్సహించాలని ఈ సందర్భంగా వారికి స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన పిల్లలతో రేపటి నుండి ఎక్కువ మంది పిల్లల్ని హాజరయ్యేలా లీగల్ సర్వీస్ ప్రతినిధులు, కురిమేటి యాదయ్య, మోటివేషన్ చేస్తూ ప్రోత్సహిచారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఎడ్యుకేషన్ టీచర్ సంగిశెట్టి రాములు పాల్గొన్నారు.

# ఘనంగా నిత్య సహాయమాత పండుగ




ప్రజాపక్షం/మునుగోడు: మండల కేంద్రంలోని కమ్మగూడెం యేసు నామకరణ దేవాలయంలో శనివారం నిత్య సహాయ మాత పండుగ ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా రోజ్ మెరియన్స్ సభ నుంచి గురువు భాగ్యరాజ్ పాల్గొని దివ్యబలి పూజ సమర్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రార్థన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడచిన సంవత్సర కాలమంతా కలిగిన మేలులకు కృతజ్ఞతగా నిత్య సహాయమాత పండుగ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ పూజా కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి,సంఘం బలోపేతానికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.నిత్య సహాయమాత సందేశాన్ని భక్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మత గురువులు ప్రతాప్, ధనరాజ్,రాయప్ప, చిన్నయ్య,అంతోని, గ్రామస్తులు మార్చేని ప్రభాకర్,సాగర్,మధు,సుధాకర్,తంబి,జోసఫ్, రాజా, భాస్కర్,రవి, లూర్థు రాజు,విజయ్, ఆరోగ్యం,ప్రకాష్, జ్వాకిమ్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## కంటి పరీక్ష వైద్య శిబిరం

ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: జిల్లా బాల భవన్ సమ్మర్ క్యాంపులో నేడు బాల, బాలికలకు లయన్స్‌క్లబ్ ఆఫ్ సూర్యాపేట కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం నిర్వహించి విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలభవన్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ సర్వేంద్రియానం, నయనం ప్రధానమని, సంవత్సరానికి ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ప్రతి వేసవిలో కంటి, దంత వైద్యులతో పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. శనివారం 250 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా అందులో 24 మందికి ఎక్కువ సైట్ ఉందని, కళ్ల అద్దాలు వాడాలని డాక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రియాజ్ జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : రాష్ట్ర గ్రంథాలయం సంస్థ చైర్మన్ ఎండీ రియాజ్ జన్మదినం సందర్భంగా భువనగిరిలోని లైబ్రరీలో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవీయ విలువలకు సాక్ష్యం, విద్యార్థుల పాలిట కల్పవృక్షం లాగా సేవలు అందిస్తున్నారని చెప్పారు. తనను తాను చెక్కుకుంటూ నిటారుగా నిలిచిన పర్వతం ఆయన ఒక ఆపన్న హస్తం అన్నారు. స్నేహితులే తనకు సమస్తం కులమతాలకు అతీతమైన మనస్తత్వం, విద్యావేత్త, పోటీ పరీక్షల నిపుణుడు, అభ్యుదయ వాది, టిపిసిసి అధికార ప్రతినిధి అన్నారు. ఈ కార్యక్రమంలో పోత్నాక్ ప్రమోద్ కుమార్, చిక్కుల వెంకటేష్, పడిగేల ప్రదీప్, నాగరాజు యాదగిరి, అభిద్ అలీ, ఎడ్ల శ్రీనివాస్, అమనాథ్, ఇజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు



ప్రజాపక్షం/బీబీనగర్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 20 నుండి ప్రారంభమైన వ్యాయామ ఉపాధ్యాయుల శిక్షణా తరగతులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిర ప్రేమ జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ తరగతులు శనివారం ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలని విద్యార్థినీ, విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు యోగ వ్యాయామము క్రమశిక్షణతో కూడుకున్న విద్యను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు జి.మాధవి, బందారి, డిఆర్పీలు రఘువీర సింగ్, కే.గోపాల్, ఏ.మంజుల, మహేష్, కే.దశరథ్ రెడ్డి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



## మన్యం ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం పొందిన వ్యక్తి గిరి ప్రసాద్

**ప్రజాపక్షం/భువనగిరి :** మన్యం ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం పొందిన వ్యకి గిరి ప్రసాద్ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకులు సాయుధ పోరాట యోధులు మాజీ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ నల్లమల్ల గిరి ప్రసాద్ 29వ వర్ధంతి సందర్భంగా శనివారం భువనగిరిలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దాసరి లక్ష్మ య్య, నాయకులు చింతల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణాల పరిశీలన



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను తహసిల్దార్ వి.లావణ్య, డిప్యూటీ తహసిల్దార్ సఫియోద్దీన్, ఆర్ఐ మల్లికార్జున రావు, వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడికి శుభాకాంక్షలు



**ప్రజా పక్షం/ నిడమనూరు:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుపులేటి సైదయ్య, నిడమనూరు మాజీ ఎంపీపీ అంకతి వెంకట రమణ శనివారం ఆయన స్వగృహంలో కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి మహేష్ గౌడ్ వారికి సూచించారు.

## మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ధన్వాడః** ధన్వాడ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ జన్మదినం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నీరటి నరసింహనాయుడు ముదిరాజ్, కొండారెడ్డి, ధన్వాడ మండల విలేకరి సంఘ అధ్యక్షులు కే.శంకరయ్య, నీరటి రాంచంద్రయ్య, నీరటి బాబా, ముత్యం రాములు, నీరటి ఉషానయ్య, నీరటి శివ, నీరటి సంజీవమని భార్గవ నాయుడు, నీరటి కృష్ణయ్య పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాలు అందించాలి

**ప్రజాపక్షం/కోదాడ:** పాఠశాలలు ప్రారంభమయ్యే జూన్ 12వ తేదీ నాటికి పాఠ్యపుస్తకాలు ఉచిత దుస్తులు, నోట్ పుస్తకాలు పాఠశాలలకు చేర్చాలని టిఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.నాగేశ్వర రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కోదాడ కట్టసాయి భవాని మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ శిబిరం తనిఖీ నిమిత్తం హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. పాఠ్యపుస్తకాలు ఆలస్యం కావడం మూలంగా విద్యార్థులు చదువుకుంటు పడుతుందని, అధికారులు జాప్యం చేయకుండా సరఫరా చేయాలని కోరారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణలో భాగంగా టిఎస్‌యూటిఎఫ్ రాష్ట్రం సంఘం పిలుపు మేరకు సూర్యాపేట జిల్లాలో



మే 25 నుండి 30వ తేదీ వరకు బడిబాట ప్రచార జాతకు సమాజంలోఅందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు నాగేశ్వరరావు, తోడేటిబాబు, బ్రహ్మయ్య, సనత్‌కుమార్, శ్రీనివాసరావు, ఓంకార్, ఎం.శ్రీనివాస రావు, ఉపేందర్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

# 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథక రక్షణకై ఈనెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాకు వందలాదిగా కార్మికులు తరలి రావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ కోరారు. శనివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెంచికల్ పహాడ్ గ్రామంలో ఉపాధి హామీ పని చేస్తున్న కార్మికుల వద్దకు వెళ్ళి వారి సమస్యలను తెలుసుకొన్నారు. అనంతరం నర్సింహ మాట్లాడుతూ పేదలు కష్టజీవులు తమ జీవనోపాధి కోసం, చట్టాల కోసం, పని కోసం, భూమికోసం, భువ్వ కోసం పోరాడి హక్కులు, చట్టాలు సాధించుకుంటే కేంద్రంలోని ఈ మోడీ ప్రభుత్వం ఆహక్కులను, చట్టాలను ఒక్కొక్కటిగా రద్దు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, ఫీల్ అసిస్టెంట్ సిలివేరు మహేందర్, ఉపాధి హామీ కార్మికులు గోపె రాజయ్య, కొంతం లత, చిన్నం శ్రీలత, సాలమ్మ, సరోజన, సుజాత, ఇందిర, సుబ్బురు కలమ్మ, సప్న, బీరమ్మ, రజిత, చింతల పద్మ పాల్గొన్నారు.

# భద్రతకు కరువైన బడులు

**ప్రజాపక్షం/ఉండవెల్లిః** ప్రభుత్వ పాఠశాలలంటేనే ఎవరికి బాధ్యత లేని విధంగా వ్యవహరిస్తుంటారు. ప్రస్తుతం వేసవి సెలవులు రావడంతో ఉపాధ్యాయులు విద్యార్థులు ఎవరు బడులకు వెళ్లారు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలలోనూ రాత్రి పగలు భద్రత కరువై అసాంఘిక కార్యక్రమాలు ఆటలు తదితర వంటివి చేపట్టడానికి అవకాశం గా మారింది. ప్రభుత్వము విద్యాభివృద్ధి కోసం కోట్ల రూపాయలు ఖర్చులు చేస్తున్న పాఠశాల భద్రత కోసం వాచ్‌మెన్ కూడా ఏర్పాటు చేయాలని దుస్థితిలో ప్రభుత్వాలు కొనసాగుతున్నారు. ఫర్నిచర్ పాఠశాలను చెట్లను కొట్టడం మద్యం సీసాలు పారవేయడం తదితర జంతువులు సంతరించడం ఆవాసాలుగా మారుతున్నాయి. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం స్థానికుల పైన ఉన్న రెండు అలాగనే నిర్లక్ష్యం వివరించడం వల్ల భద్రత లేని దుస్థితిని ఏర్పడింది. ఉండవెల్లి మండలంలోని ప్రాథమిక పాఠశాలలు 12 ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 5 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు ఉన్నట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. 2024/2025 సంవత్సరంలో 2160 మంది విద్యార్థులు విద్యాభ్యాసం అభ్యసించినట్లు అధికారులు వెల్లడించారు. పాఠశాలలో ప్రహరీ



గోడలు లేకపోవడంతో పశువులు గొర్రెలు సంచారిస్తూ బడుల్లోనే మందు సేవించడం తదితర వంటి కార్యక్రమం నిర్వహించడం అన్నవైతేగా వస్తుంది. వాచ్‌మెన్లు ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడంతో అపరిశుభ్రతకు దారితీస్తుంది. పాత గోడలు శిథిలావస్థకు చేరిన పాఠశాలలు పడిపోవడానికి కారణం ప్రధానం. పాఠశాలలో దుర్వాసన అపరిశుభ్రత చోటు చేసుకుంటున్నాయి. వివరాల్లోకి వెళితే ప్రగటూరు బైరాపురం బస్వాపురం పాఠశాలలో ప్రహరీ గోడలు లేవు. కంచుపాడు గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు చెట్లు నరకడం వంటి చోటు చేసుకున్నట్లు స్థానికులు వాపోతున్నారు.

# వైభవంగా బొడ్రాయి తృతీయ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి గ్రామ బొడ్రాయి (నాభిశిల) తృతియ వార్షికోత్సవ వేడుకలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. బొడ్రాయి వద్ద పురోహితులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. భక్తులు బొడ్రాయి వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ నాయిని మాధవరెడ్డి జమున, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్‌రెడ్డి, రైబసా మాజీ అధ్యక్షుడు కేసాని



లింగారెడ్డి, నీల లక్ష్మ య్య, బొడిగె శంకర్‌గౌడ్, బూడిద మల్లేష్, బొడ్డుపల్లి శంకర్, తోటపల్లి కిరణ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ యాదగిరిగుట్ట మండల కార్యదర్శిగా మహేందర్

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** భారత కమ్యూనిస్టు పార్టీ యాదగిరిగుట్ట మండల కార్యదర్శిగా కల్లెపల్లి మహేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన సిపిఐ మండల మహాసభలో నూతన మండల కమిటీని ఎనుక్న కున్నారు. సహాయ కార్యదర్శిగా పేరబోయిన మహేందర్, మండల కార్యవర్గ సభ్యులుగా బబ్బురి శ్రీధర్, పేరబోయిన



బంగారు, పేరబోయిన పెంటయ్య, మునుకుంట్ల నరసమ్మ, ఆరె పుష్ప, నమిల సంజీవ, రాయగిరి బాలకిషన్, బోదాసు స్వామి, గోరేటి రాములు వీరితోపాటు 35 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్టు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ ప్రకటించారు.

## కోదాడ వాసికి డాక్టరేట్

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణానికి చెందిన చింతలపాటి మమత నాగేంద్రంకు ఉస్మానియా యూనివర్శిటి విశ్వ విద్యాల యం డాక్టరేట్ ప్రకటిం చింది. ఉస్మానియా యూనివర్శిటి బిజినెస్ మేనేజ్‌మెంట్ విభా



గంలో కోవిడ్ మహమ్మారికి ముందు తర్వాత ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో ఉద్యోగుల నిలుపుదల వ్యూహాలపై తులనాత్మక అధ్యయనం అనే పరిశోధన అంశంపై ప్రొఫెసర్ వి.శేఖర్ పర్యవేక్షణలో చింతలపాటి మమత పిహెచ్‌డి పూర్తి చేయడంతో ఈ డాక్టరేట్ వరించింది. మమతకు డాక్టరేట్ పట్టా పొందడంతో తల్లిదండ్రులు శ్రీరాములు నాగమణి, కుటుంబ సభ్యులు, బంధువులు, పట్టణ వాసులు అభినందించారు.

## ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తా

**ప్రజాపక్షం/గుండాల;** నేటి రాజకీయాల్లో తాను తన కుటుంబాల కోసం సంపాదించుకోవాలనే తపన ప్రతి ఒక్కరికి ఉంటుందని అది ఆచరణలో ప్రజలు చూస్తున్నారని ఇది నిజమని కానీ రాజకీయాల్లో స్వప్రయోజనం కోసం కాకుండా అవకారం ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయడంలోనే ఈ జన్మకు నిజమైన సార్ధకం ఉంటుందని ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్ అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో తాను సంపాదించిన దాంట్లో ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములై ఆపద్భందవుడిగా వారి కష్టాసుఖాల్లో పాలుపంచుకున్నప్పుడే జన్మకు నిజమైన సార్ధకం ఉంటుందని, పార్టీలకు అతీతంగా సామాజిక సేవలో భాగంగా ఆపదలో ఉన్న ప్రతి పేదను ఆదుకుంటు, గ్రామాలలో ఆలయాల నిర్మాణం, ఆర్థిక భరోసాను ఇస్తూ ప్రజల్లో మమేకమవ్వడంలో ఉన్న ఆనందం ఎక్కడా లేదని ఆయన అన్నారు. మునుముందు కూడా ప్రతి పేదకు కష్టాసుఖాల్లో పాలుపంచుకుంటూ వారికి అండగా ఉండడంతో పాటు ఆర్థిక భరోసాను కల్పిస్తానని ఆయన అన్నారు.

## వనమహోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలి : ఎంపిడిఒ

**ప్రజాపక్షం/చండూరుః** మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో వనమహోత్సవ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఎంపిడిఓ బండారు యాదగిరి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు ,ఉపాధి హామీ సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలలో మొక్కలు నాటుటకు గ్రామ పంచాయితీల వారిగా ఇచ్చిన టార్గెట్లు ,ఇచ్చిన పని ప్రదేశాలు గుర్తించి ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. విధి నిర్వాహనలో అలసత్వం వహిస్తే సహించేది లేదని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిఓ మాధవరెడ్డి, ఏపిఓ శ్రీనివాసులు , పంచాయితీ కార్యదర్శులు , ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లను శరవేగంగా పూర్తి చేసుకోవాలి

## ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** తెలంగాణ ప్రభుత్వం సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. మండలం లోని చెరువుమాధారం, బుద్ధారం, నేలకొండ పల్లి, గువ్వలగూడెం గ్రామాలలో శనివారం పర్యటించారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను అమలు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. వర్షాలు పడుతున్నందున్న రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించే సమయంలో ప్రభుత్వం "విత్తనాలు సరఫరా చేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతాంగం కోసం అనేక సంకేమ పద కాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ కు దక్కుతుందని అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నందున్న అభివృద్ధి ఫలాలు జిల్లా కు ఎక్కువగా అందుతున్నాయని అన్నారు. పార్లమెంట్ పరిధిలో రూ.14 కోట్ల తో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలి పారు. కాంగ్రెస్ ప్రణాళిక, ప్రకారం సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయి కార్యకర్తలందరికీ అండగా నిలుస్తామని అభ యమిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు శాఖమూరి రమేష్, వెంకన్న, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, బాలాజీ, భద్రయ్య, జెర్రిపోతుల సత్య నారాయణ, మామిడి సుభద్ర, కడియాల నరేష్, వడ్డె జగన్, మేకల వెంకటేశ్వర్లు, గుండా బ్రహ్మం, హనుమంతరావు, కొమ్మినేని విజయ్, కైలాసపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - ఇందిమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాగమయి



**ప్రజాపక్షం/ తల్లాడ :** పేదల సొంతింటి కల సాకారమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన సాగుతుందని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. శనివారం సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ ఆర్‌బి గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో మండలంలోని 525మంది పేదకుటుంబ లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ నిర్మాణంలో భాగంగా తల్లాడ మండలంలోని అర్హులైన పేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయటం జరు గుతుందని తెలిపారు. పేదింటి ప్రజలు పది సంవత్సారాల నిరీక్షణ తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం పేదవాడి ఇంటి కల నెరవేర్చడానికి ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి, గృహ నిర్మణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణం చేసుకోవటా నికి మనందరం ఒక పండుగలాగా, కాంగ్రెస్ కుటుంబసభ్యులు లాగా ఇందిమర్మ పట్టాలు తీసుకుంటున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. తల్లాడ మండలంలో పైలెట్ ప్రాజెక్టు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్న సందర్భంగా వారికి మొదటి విడత రూ1లక్ష జమ చేయటం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియలో సత్తుపల్లి నియోజకవర్గం అగ్రగ్రామిగా ఉందని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకి, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ప్రజలందరూ తరపున ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు కాపా సుధాకర్, పిఎసిఎస్ చైర్మన్ తూము వీరభద్రరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కిరణ్, రాయల రాము, గుర్రం శ్రీను, హౌజింగ్‌శాఖ అధికారులు, పంచాయ తీల ఇందిరమ్మ కమిటీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జెఈఈ మెయిన్ ఫలితాల్లో శ్రీచైతన్య అగ్రస్థానం



**ప్రజాపక్షం/ఖమ్మం టౌన్ :** జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక ఇంజనీ రింగ్ ప్రవేశ పరీక్ష అయిన జెఈఈ మెయిన్ పేపర్ 2లో (బిఆర్క్, బి ప్లానింగ్) పరీక్షా ఫలితాల్లో శ్రీచైతన్య కళాశాల ఖమ్మం విద్యార్థులు వివిధ కేటగిరిలలో ఆలిండియా ర్యాంకులు సాధించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. శనివారం ప్రకటించిన ఫలితాల్లో పి. సాయి కుమార్ ఆలిండియా 55వ ర్యాంకు, ఎ. గోవర్ధన్ ఆలిండియా 129వ ర్యాంకు సాధించినట్లు వారు తెలిపారు. వీటితో పాటు వివిధ కేటగిరి లలో వరుసగా 55, 85, 129, 210, 275, 292, 292, 339, 368, 493, 570, 594, 620, 710, 712, 728, 751, 778, 892, 918, 953, 982 వంటి ఆలిండియా 1000లోపు ర్యాంకులు సాధించార న్నారు. ఈ సందర్బంగా శ్రీచైతన్య విద్యా సంస్థల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ మారుతున్న పరీక్షా విధానాలకు అనుగుణంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసే తులనాత్మక విద్యా ప్రణాళికతో పాటు రాష్ట్రంలోనే బెస్ట్ లెక్చరర్లచే విద్యా బోధన అందిస్తున్నట్లు ఆయన తెలి పారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్‌తో పాటు డైరెక్టర్ శ్రీవిద్య, అకాడమిక్ డైరెక్టర్ సాయిగీతిక లు అభి నందించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం సిహెచ్ చేతన్ మాథుర్, ఎగ్జి క్యూటీవ్ డీన్ ఎన్ఆర్ఎస్‌డి వర్మ, డిన్ జె. కృష్ణ, ఎజిఎంలు సిహెచ్ బ్రహ్మం, జి. ప్రకాష్, జి. గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

# బిఆర్క్, ప్లానింగ్ ఫలితాల్లో హార్వెస్ట్ ప్రభంజనం



**ప్రజాపక్షం/ఖమ్మం టౌన్ :** దేశ వ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కళాశా లల్లో ఆర్కిటెక్చర్, ప్లానింగ్ విద్యనభ్యసించుటకు ఎన్‌టిఏ వారు ప్రతిష్టా త్మకంగా నిర్వహించిన మెయిన్స్ బి ఆర్క్, ప్లానింగ్ పరీక్షా ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు ఆల్ ఇండియా టాప్ ర్యాంకులు సాధించి నట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల యాజమాన్యం తెలిపింది. శని వారం ప్రకటించిన ఫలితాల్లో వివిధ కేటగిరిల్లో తమ కళాశాల విద్యా ర్థిని జస్వంత్ సాయి 38వ ర్యాంకు సాధించి అగ్రస్థానంలో నిలిచార న్నారు. బి. సాయిచరణ్ 50వ ర్యాంకు, బి. సంజయ్ 86వ ర్యాంకు, ఎం. నాగయశ్వంత్ 117వ ర్యాంకు, వై. సాయినేహా 128వ ర్యాంకు, బి. ప్రణీత 141వ ర్యాంకు, వేముల సాయిదీపక్ 206వ ర్యాంకు, పి. క్రిష్ సాత్విక్ 225వ ర్యాంకు, వి. శరణ్ గోపాల్ స్వామి 253వ ర్యాంకు, ఎన్. రాఘవేంద్ర నవనీత్ 302వ ర్యాంకు కందుల రోహిత 346వ ర్యాంకు కమతం విన్య 363వ ర్యాంకులు సాధించారన్నారు. ప్లానింగ్ విభాగంలో వేముల సాయిదీపక్ 64వ ర్యాంకు, వై. సాయి నేహా 856వ ర్యాంకులు సాధించారని వారు వివరించారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను విద్యా సంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్. పార్వతిరెడ్డి లు అభినందించారు. భవిష్య త్తులో మరిన్ని విజయాలను సాధించారని వారు ఆకాంక్షించారు.

# పాలిసెట్ ఫలితాల్లో న్యూస్ విద్యార్థిని ప్రతిభ




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పాలిసెట్ ఫలితాల్లో నల్లగొండ జిల్లా కేంద్రంలోని యాటకన్నా రెడ్డి కాలనీలోని న్యూస్ పాఠ శాల విద్యార్థిని జి. వాగ్దేవి రాష్ట్రస్థాయిలో 51 వ ర్యాంక్ సాధించి ఉత్తమ ప్రతిభ కనప ర్చిందని పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థి పై తీసుకునే శ్రద్ధకు నిదర్శనం అని ఉపా ధ్యాయుల నిరంతర కృషి,ప్రత్యేక ప్రణాళిక, తల్లిదండ్రుల సహకారంతో సాధ్యమైంది అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, హెడ్ మిస్ట్రెస్ గంట్ల పద్మ, ప్రిన్సిపల్ అలుగుబెల్లి తిరుమలరెడ్డి, అలుగుబెల్లి స్పందన, పర్వత రెడ్డి, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్, టిఆర్‌జెసి ఎంట్రన్స్ లో విద్యార్థి ప్రతిభ



**ప్రజాపక్షం/నందికొండ:** తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే 2025 పాలిటెక్నిక్ ఎంట్రన్స్,తెలంగాణ రెసిడెన్షి యల్ జూనియర్ కాలేజీ ఎంట్రన్స్ లో స్థానిక మహాత్మ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థి నిఖిల్ అద్భుత ప్రతిభ కనబరిచాడు. పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఎంపీసీ విభాగంలో 238, టి ఆర్ జే సి ఎంట్రన్స్ లో 85వ ర్యాంకు సాధించాడు.అద్భుత ప్రతిభతో ర్యాంకు సాధించిన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# అక్రమ మట్టి రవాణాను ఆపాలి





**ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి :** జిల్లాలో మట్టి మాఫియా బరి తెగిస్తోంది. జిల్లా వ్యాప్తంగా అక్రమంగా తరలింపు సాగి పోతుంది. ఎవరు ప్రశ్నించినా అడ్డుకున్నా ఆగేది లేదన్నట్లుగా యథేచ్ఛగా పెద్ద ఎత్తున జరుగుతోంది. మల్దకల్ గద్వాల మండ లాల్లో ఆక్రమ మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అయినా క్షేత్రస్థాయిలో ఉద్యోగులు అటుగా కన్నెత్తి చూడటం లేదు. రెండు మండలాల శివారు ప్రాంతాల్లో అర్ధ రాత్రి పూట మట్టి అక్రమ రవాణాకు అక్ర మార్కులు ఆద్యం పోస్తున్నారు. చూసేవారికి మట్టే అనిపిస్తుంది కానీ అది దొంగిలించే వాడికి కోట్ల రూపాయల ఆదాయం తెచ్చి పెడుతోంది. ఇంత తతంగం నడుస్తున్నా ఈ మట్టి అక్రమ రవాణా పై సంబంధిత అధికా రుల పర్యవేక్షణ లేకపోవడంతో మట్టి తవ్వ కాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతు న్నారు. ఎన్నో మార్లు మట్టి అక్రమ రవాణా పై రెవెన్యూ శాఖకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా ఏ శాఖ కూడా సక్రమంగా స్పందిం చకపోవడం పై అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. పగలు, రాత్రి వేళల్లో లారీలు, టిప్పర్ల ద్వారా మట్టి తరలింపుతో పల్లెలు ప్రశాంతత కోల్పోతున్నాయి. తాజాగా మేకల్ సోంపల్లి రిజర్వాయర్ నుంచి మట్టిని వెంచర్లకు అమరవాయి, తదితర గ్రామా లకు రవాణా చేస్తున్నారు.

**రోడ్లు చిందర వందర.....** అధిక బరువుతో కూడినటువంటి టిప్పర్లు అక్రమ మట్టి రవాణా చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లన్నీ చిందరవందరగా అవడంతో గ్రామస్తులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి పూట రైతులు వెళ్లే మార్గాల నుంచి పెద్ద పెద్ద టిప్పర్లు రవాణా చేయ డంతో ఇప్పటికే దెబ్బతిన్న రోడ్లపై టిప్పర్లు తిరగడంతో పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు ఇబ్బం దులు తలెత్తుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఈ అధిక బరువుతో వెళ్తున్న టిప్పర్లను నిలుపుదల చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడి మృతి

**ప్రజాపక్షం/ఖమ్మం :** తాటిచెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారీపడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన కూసుమంచిలో శనివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మందా వెంకన్న (58) గ్రామశివారులో ఉన్న తాటిచెట్టు ఎక్కి దిగుతుండగా మోకు జారీ చెట్టుపై నుంచి కింద పడ్డాడు. తీవ్ర గాయాలైన వెంకన్నను 108 ద్వారా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మరణించాడు. 40 సంవత్సరాలుగా గీత వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వెంకన్న కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

# గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి




**– పరీక్షల నిర్వహణపై సమీక్షించిన సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ ఈనెల 25న ఆదివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలకు ఉదయం ఎనిమిది గంటల వరకు జవాబు పత్రాలను ఉదయం 9.20 గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జెఎన్‌టియుహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్షా కేంద్రాల నుంచి సేకరించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. అభ్యర్థులకు అవసరమైన త్రాగునీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని, అభ్యర్థులు ఏవిధమైన ఎలక్ట్రానిక్ పరికరాలు, వాచీలు తీసుకు రావద్దన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో మెడికల్ టీం ఏర్పాటు చేయాలన్నారు. పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల రూట్‌లలో బస్సు నడపాలన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసివేయాలన్నారు. 144వ సెక్షన్ అమలు చేయాలన్నారు. జూన్ మూడు నుండి అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని, ప్రజల నుండి భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ప్రతి మండలంలో రెండు బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ఒక బృందానికి తహసీల్దార్, మరో బృందానికి నాయబ్ తహసీల్దార్లు నేతృత్వం వహిస్తారన్నారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద ప్రతి జిల్లాలో ఇప్పటికే ఒక్కో మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 253 మంది గ్రామ పాలన అధికారుల పరీక్షకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఎస్‌బిఐటిలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసి అన్ని సౌకర్యాల కల్పన చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారిణి నోడల్ అధికారిగా నియమించామన్నారు. పరీక్షా సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌డివో ఎ. పద్మశ్రీ, ఏవో అరుణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా గంజాయి పట్టివేత




**ప్రజాపక్షం/ఇల్లెందు:** విశ్వసనీయ సమాచారం మేరకు టేరకు పోలీసులు, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా శనివారం 698కిలోల నిషేధిత గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. వివరాల్లోకి వెళ్లగా పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ సమీపంలోని ఎసీఎ సులానగర్ మినిస్ట్రీ చర్చి వద్ద నిర్వహించిన వాహనాల తనిఖీలో ఎస్కార్టుగా వస్తున్న కార్ల నంబరు హెచ్ఆర్05బీకె6032, హెచ్ఆర్63ఈ7315 గల ఐచర్‌వ్యాన్‌ను ఆపి తనిఖీ చేయగా దాదాపు 698కిలోలు రూ.3,49,00,000లు విలువగల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఐచర్‌వ్యాన్‌లోని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులు, కొనుగోలు చేసిన వ్యక్తులు, రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి, కార్లను, 5మొబైల్స్‌లను సీజ్ చేశారు. ఆంధ్ర రాష్ట్రం సీలేరు అటవీప్రాంతం నుంచి హర్యానా రాష్ట్రం కురుక్షేత్ర ప్రాంతానికి అక్రమంగా గంజాయిని తరలిస్తున్నట్లు విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. పట్టుబడిన నిందితులందరూ కురుక్షేత్ర జిల్లాకు చెందిన ప్రిన్స్‌కుమార్ ఆదేశాలతో పార్సిల్ సర్వీసు మాటున గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డారు. పట్టుబడిన ఆరుగురు నిందితులు సందీప్‌కుమార్(35),లక్విందర్(21), అమర్‌నాథ్ కుమార్(26), పవన్‌కుమార్(34), రాజ్‌కుమార్(33),కృషన్‌కుమార్(35), అమ్మిన వ్యక్తులు హరిఖారా, ప్రిన్స్‌కుమార్ లను రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈమేరకు నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకుని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సీఐ టీ.సురేశ్, ఎస్సై ఎ.రాజేందర్, సీసీఎస్ ఇన్స్‌పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, సిబ్బందిని ఎస్పీ రోహిత్‌రాజ్ ప్రత్యేకంగా అభినందించారు.

# వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క హామీ ఇచ్చారు. సిపిఎం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం బృందం శనివారం వైరాలో జరిగిన జాబ్‌మేళాలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను కలిసి వైరా నియోజకవర్గ కేంద్రంలోని మౌలికమైన సమస్యలు పరిష్కారానికి నిధులు కేటాయించాలని, ఏన్కూరు మండలంలో సీతారామ ప్రాజెక్ట్ లింక్ కెనాల్ క్రింద భూములు కోల్పోయిన రైతులకు పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారం డబ్బులు విడుదల చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా నియోజకవర్గ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు మచ్చా మణి, సీనియర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, వైరా పట్టణ కమిటీ సభ్యులు కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్‌రావు, రైతులు బానోతు రవి, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్‌మేళాలో మంచినీటినందించిన లయన్స్, గ్రేట్ విజన్ క్లబ్‌లు



**ప్రజాపక్షం/వైరా:** వైరా జూనియర్ కళాశాలలో స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ వైరా సంయుక్త ఆధ్వర్యంలో జాబ్‌మేళాకు వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు అధికారులకు మంచినీటి బాటిల్స్ మంచినీటిని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ 5వేలకు మందికి సరిపోను మంచినీరు అందించడం మంచి సేవా కార్యక్రమాన్ని లయన్స్‌క్లబ్‌లను కొనియాడారు. అనంతరం ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ క్లబ్‌ల సభ్యులు మంచినీటి కోసం ఏర్పాటు చేసిన శిబిరాన్ని ప్రారంభించి బాటిల్స్‌ను జాబ్‌మేళాకు వచ్చిన వారికి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, వైరా సొసైటీ అధ్యక్షులు బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, జిఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్ రావు, చింతోజు నాగేశ్వరరావు, వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, ఉయ్యూరు రామకృష్ణ, అబ్బూరి రమేష్, మరికంటి రాంగోపాల్, గంగవరపు కిషన్, చెరుకూరు శ్రీనివాసరావు, ఏపూరి రాజారావు, గజ్జల కృష్ణమూర్తి, పులి కృష్ణార్జున్‌రావు, గద్వాల రవీందర్ తదితరులు మంచినీటిని అందించారు.

# మృతుని కుటుంబానికి బియ్యం వితరణ



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** మండల పరిధిలోని చిమ్మపుడి గ్రామానికి చెందిన గొర్రె మాధవరావు ఇటీవల మృతిచెందారు. ఆ కుటుంబానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ గుత్తా వెంకటేశ్వర్లు బియ్యం వితరణ చేశారు. మానవ సేవే మాధవ సేవ అని తలంచి గత ఎనిమిదేళ్లుగా గ్రామంలో కుల, మత రాజకీయాలకు అతీతంగా గుత్తా వెంకటేశ్వర్లు సమాజ సేవ చేస్తున్నారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సాయంగా 50 కేజీల బియ్యాన్ని వితరణగా అందిస్తున్నారు. శనివారం ఇటీవల మృతిచెందిన మాధవరావు కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి 50 కేజీల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. గుత్తా వెంకటేశ్వరరావు అందిస్తున్న సేవలను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డి విజయ్‌రెడ్డి, గుండ్ల ముత్తయ్య, సచ్చు వీరబాబు, మాధవరావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా పోలీస్‌స్టేషన్‌లో ఐదుగురు కానిస్టేబుల్‌లు బదిలీ

**ప్రజాపక్షం/వైరా:** వైరా పోలీస్‌స్టేషన్‌లో గత కొన్ని సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న ఐదుగురు కానిస్టేబుల్ శనివారం జిల్లా వ్యాప్తంగా జరిగిన బదిలీ అయ్యారు. సయ్యద్ కూసుమంచికి, విజయరావు వేంసూరుకు, బాల్య ఖమ్మం ట్రాఫిక్‌కు, రంగారావు ఖమ్మంకు చిరంజీవి ఖమ్మం ట్రాఫిక్‌కు బదిలీ అయ్యారు. విధి నిర్వహణలో ఐదుగురు కానిస్టేబుల్‌లు ప్రజల్లోను అధికారుల్లో చక్కటి పేర్లు సంపాదించుకున్నారు.

# పునరావాసం, పరిహారం చెల్లించకుంటే జేకేఓసీని అడ్డుకుంటాం



**ప్రజాపక్షం/ఇల్లెందు:** పునరావాసం, పరిహారం చెల్లించకుంటే జేకేఓసీని అడ్డుకుంటామని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె.సారయ్య హెచ్చరించారు. స్థానిక ఏరియా జీఎం కార్యాలయంను సీపీఎం జిల్లా నాయకుడు అబ్దుల్‌నభీ అధ్యక్షతన అఖిలపక్షం ఆధ్వర్యంలో శనివారం ముట్టడించి, సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఏరరియా జీఎం వి.కృష్ణయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భూసేకరణ చట్టం 2013ప్రకారం నిర్వాసితులకు పునరావాసం, పరిహారం అందించాలని, సింగరేణి ఓసీ మినహా మిగిలిన క్వార్టర్లను, సొంత ఇళ్ల భూమిని రెవెన్యూకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఓసీ ప్రభావిత ప్రాంతాల్లో సింగరేణి సంస్థ అభివృద్ధి చేపట్టాలని, ఆప్రాంత యువతకు ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. సింగరేణి ఓసీ ప్రభావిత ప్రాంత ప్రజల బాగోగులు చూడకుంటే ఓసీ పనులు సాగనివ్వమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె.వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ నేతలు తోడేటి నాగేశ్వరరావు, రాంసింగ్, బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ దాస్యం ప్రమోద్, తెదేపా క్లింట్‌రోచ్, మాజీ ఎంపీటీసి పూనెం సురేందర్, విజయలక్ష్మి నగర్ మాజీ సర్పంచి పూనెం కవిత, వి.శ్రీనివాస్, జి.మొగిలీ, ఎస్.మహేశ్, తాళ్లూరి కృష్ణ, దనసరి పగిడిద్దరాజు, పి.సారంగపాణి, ఎం.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో మెగా జాబ్‌మేళా విజయవంతం



**ప్రజాపక్షం/వైరా:** వైరాలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క చొరవతో చేపట్టిన మెగా జాబ్‌మేళా విజయవంతమైంది. ఉదయం నుంచే జాబ్‌మేళా ప్రాంగణం నిరుద్యోగ యువతతో నిండిపోతుంది. ఆన్‌లైన్‌లో సుమారు 8500 మంది నిరుద్యోగులు రిజిస్ట్రేషన్ చేయించుకోగా, ఆన్‌లైన్‌లో 1500 పైగా రిజిస్ట్రేషన్ చేర్చుకున్నారు. సుమారు 80 కంపెనీలు, ప్రతినిధులు, నిరుద్యోగులకు జాబ్ కల్పించేందుకు ఇక్కడికి తరలించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఇబ్బందులు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. జాబ్‌మేళా వద్ద విద్యార్హతను బట్టి కౌంటర్లు వారీగా ఇంటర్వ్యూ ఏర్పాట్లు చేశారు. జాబ్‌మేళా కార్యక్రమం వద్ద హెల్త్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసి మందులను అందుబాటులో ఉంచారు. ఏది ఏమైనా తొలిసారి వైరాలో జరిగిన మెగా జాబ్ మేళాలకు విశేష స్పందన రావడం నిరుద్యోగుల్లో ఉత్సాహాన్ని పెంచింది. గత కొన్ని రోజులుగా వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ జాబ్‌మేళా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. జాబ్‌మేళా విజయవంతంతో సంతోషం వ్యక్తంచేశారు.

# పట్టుబడిన గంజాయి దహనం

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ఖమ్మం కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల్లో నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న నిషేధిత గంజాయిని పోలీసు కమిషనర్ సునీల్‌దత్ నేతృత్వంలో శనివారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేసినట్లు పరిపాలన విభాగం అడిషనల్ డిసిపి నరేష్ కుమార్ తెలిపారు. ఖమ్మం వన్‌టౌన్, టూటౌన్, రూరల్, ఖానాపురం హవేలీ, కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, వైరా, తల్లాడ, సత్తుపల్లి, వివిఎం బంజర, వేంసూరు, ఏన్కూర్ పోలీసు స్టేషన్లకు సంబంధించిన 17 కేసుల్లో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ, విక్రయిస్తూ తనిఖీల్లో పోలీసులకు పట్టుబడిన నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిసిపి తెలిపారు. వారి నుంచి స్వాధీనం చేసుకున్న 90.706 కిలోల ఎండు గంజాయిని సీజ్ చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటీఫికేషన్ల ఆధారంగా పోలీసు ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేసినట్లు తెలిపారు. తల్లాడ మండలం గోపాల్‌పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ బయోవెస్టేజ్ బర్నింగ్‌ప్లాంట్‌లో గంజాయిని దహనం చేసినట్లు పేర్కొన్నారు. టాస్క్‌ఫోర్స్ ఏసిపి రవి పర్యవేక్షణలో జరిగిన దహనంలో సిసిఆర్బీ సిఐ స్వామి, తల్లాడ ఎస్సై కొండలరావు ఇతర అధికారులు పాల్గొన్నట్లు డిసిపి తెలిపారు.